# శ్రీహరికోట

(మొదటిపేజీ కొరవ)

డాక్టర్ సారాభాయ్‌గారి బృందం మొన్న సోమవారం ఉదయం కారులో 7.30 గంటలకు సూళ్లూరుపేట టి. బి. చేరుకున్నారు- మద్రాసుస్టేట్ టూరిస్టుశాఖవారి రెండు ఎర్ కండిషన్డ్ కార్లలో. స్టేట్ గెస్ట్‌గా 'ట్రీట్' చేయవల్సిందిగా మన కలెక్టరు గారికి అంతకుముందు రాత్రే టెలిగ్రామ్ వచ్చిందట.

సూళ్లూరుపేట టి. బి. లో కాఫీ ఫలహారం కాగానే 8.30 కల్లా శ్రీహరికోటకు వేయబడిన రోడ్డు మీద బయలుదేరారు. వెనుక పోలీసు జీపులు దుమ్ము లేపుతూ వెళ్ళాయి. సూళ్లూరుపేటనుండి శ్రీహరికోట దీవి యవతల బకింగ్‌హాం కాల్వదాకా 12 మైళ్ళ రోడ్డు. అందులో 8½ మైళ్లవరకే మన మామూలు గులకరోడ్డు. మిగతా అంతా యింకా మట్టి వరుస్తున్నారు. అక్కడివరకూ వెళ్ళి కార్లు ఆగిపోయాయి. శాస్త్రజ్ఞులు కారుదిగి జీపులెక్కారు.

బకింగ్‌హాంకాల్వ దాటేందుకు వీరి రాక కోసం తాత్కాలికంగా ఏదో కొయ్యబ్రిడ్జి వేసినట్టున్నారు. చిన్నగా ఆ కొయ్యబ్రిడ్జి దాటుకుని జీపులన్నీ శ్రీహరికోట దీవిలోకి చేరాయి.

ఇక్కడ యీ రోడ్డు కథ కొంత చెప్పుకుందాం: దాదాపు యేడేళ్ల కితం కేంద్ర ప్రభుత్వ పథకంక్రింద శాంక్షనై ప్రారంభమైన రోడ్డు యింతదాకా ముప్పాతికైనా పూర్తిగాకుండా పడివుంది! అప్పుడు 9 లక్షలకు ఎస్టిమేటట. ఇప్పటివరకు ఖర్చు 15 లక్షలైనా పరిస్థితి యిది! ఇదంతా గులకరోడ్డుకు, తారురోడ్డు కావాలంటే యింకా ఎన్నిలక్షలు కావాల్నో? ఈ లెక్కన యింకెంతకాలం పడుతుందో?

ఎట్లయితేనేం రోడ్డుదాటి, కొయ్యబ్రిడ్జి దాటి దీవిలో చేరారు. జీపుల్లో బయలుదేరారు. ఆ ఇసకదార్లల్లో అడివాకులు, చెదాచెదరం. కొన్నిచోట్ల ఇసకపైకూపేసి జీపులుపోయే మోయిన రహదారిగా చేసారు. ఇసకం దాటింతేని ఆ అడివిలో జీపులు గిపెడూ నేరుగా, అక్కడక్కడా వంకర్లుతిరుగుతూ దాదాపు 5 మైళ్లు మనోహరంగా బారులు తీర్చి పెరిగివున్న చవకచెట్లు, యూకలిప్టస్ చెట్లు 'గార్డ్ అఫ్ ఆనర్' యిస్తుండగా సరిగ్గా సముద్రపొడ్డున రవణప్ప సత్రం వద్దకు పోయాయి.

మధ్యలో రెండు జీపులు కాలోలు కదలేక యిర్చిపోయాయి. వాటిల్లోవాళ్ళు ఎట్లనో మిగతాజీపుల్లో సర్దుకొని నానాయాతనపడి పళ్ళు ప్రయాణం చేసుకుని టిఫిన్ వొడ్డున పడ్డారు.

ఓహో! ఎంత మనోహరమైన ప్రదేశం! మనస్సు పరవశించిపోయింది పిదోస్వాప్ని కానవూతుంతో. ఏ హవాయ్ దీవుల్లోకో వచ్చిపడ్డామా అన్పించింది. మనదౌర్భాగ్యం కొద్దీ ఇది యీ ఇండియాలో, ప్రత్యేకించి యీ ఆంధ్రప్రదేశ్‌లో, చేరివుండబట్టి ఇన్నాళ్ళూ గుర్తింపుకు రాకుండా అనామకంగా వుండిపోయిందిగానీ మరేదేశంలోనో అయివుంటేనా, ఎంతోరాణింపుకు వచ్చివుండేది. అందుకనే కాబోలు సారాభాయ్ ఆ మధ్యాహ్నం ప్రెస్ వాళ్ళతో మాట్లాడుతూ వాళ మాటన్నారు- "There are not many Sriharikotas in India or for the matter of fact in the whole world"- (ఈ ఇండియాలో, అమాటకొస్తే యీ అఖిలప్రపంచంలోనే యీ శ్రీహరికోటవంటి ప్రదేశాలు అట్టేలేవు. వున్నదల్లా యిక్కడే, యీ వొక్కచోటే)- అన్నారు.

వెంటనే సారాభాయ్‌గారు రంగంలోకి దిగి ఆప్రదేశమంతా మ్యాపులు పెట్టుకుని కలియదిరిగారు. టిఫిన్ వొడ్డున దాదాపు 6 మైళ్ళు వెళ్ళివచ్చారు. రవణప్పసత్రంవెళ్ళి ఆ పురాతన కట్టడమంతా చూశారు 1870 లో అచ్చయిన 'నెల్లూర్ మాన్యువల్' ప్రకారం చెప్పాలంటే- "This choultry established, at a date unknown, for the convenience of pilgrims from Rameswaram to Benaras"- దీనర్థం: ఏ రెండు వందలయేళ్ళపూర్వమో రామేశ్వరం-కాశీ యాత్రికుల సౌకర్యార్థంగా యీ సముద్రపుడ్డున యీ సత్రం నిర్మాణమైనట్టున్నది. సత్రం శిథిలమైనట్టు కనపడుతున్నా దాలవరకు చెక్కుచెదరకుండానేవుంది. వంటాలు వీకే కొన్నాం గుర్తులుకూడావున్నవి. కొద్దిగా రిపేర్లుచేసి ప్రహరీగోడలు కట్టుకుని యీ సత్రాన్నే వాడుకోవచ్చుననే అభిప్రాయం వెలిబుచ్చారు సారాభాయ్‌గారు. తొలుత ప్రథమదశలో శ్రీహరికోట రాకెట్ సెంటర్ ఏర్పడిన వెంటనే యీ రవణప్పసత్రం టిఫిన్ వొడ్డునుండి చుట్టూ 5 కిలోమీటర్లప్రాంతం కావల్సివుంటుందన్నారు. క్రమేణా యీ శ్రీహరికోటదీవి మొత్తం వీరి ఆధీనంలోకి వెళ్ళాల్సివుంటుంది.

మధ్యాహ్నం 12 గంటలకల్లా 6 కిలోమీటర్ల ప్రాంతమంతా చూసుకుని జీపులో కొత్తరేవుగ్గాన ఫారెస్టుశాఖవారి బంగళాకు చేరుకున్నారు. అక్కడ జిల్లాధికారులతో వాళ్ళకళ్ళవిషయమూ సమగ్రంగా చర్చించారు. తొలుత యీ దీవిలోని గుడిసెలు, యిళ్ళు, మొతంభూములు ఖాళీచేయించి రాకెట్ సెంటర్ స్వాధీనం చేయించాలి. ఇదంతా నాలుగునెల్లలోపల అవుతుందా అన్నారు. కలెక్టరుగారు తప్పక ఖాళీ చేయించగలనన్నారు. ప్రథమదశలో ఖాళీ చేయవలసిన 5 కిలోమీటర్ల భాగంలో 69 గుడిసెలు, 42 ఎకరాల మాగాణిభూమి, 175 ఎకరాల మెట్ట ఖాళీచేయవల్సి వుంటుంది. ఆ తర్వాత దీవంతా ఖాళీ చేయించాలంటే 725 ఎకరాల మాగాణి, 4 వేల ఎకరాల మెట్ట 1608 కుటుంబాలను ఖాళీచేయించాల్సివుంటుంది.

కలెక్టరు శంకరన్‌గారు వేయించిన లెక్కప్రకారం మొదట యీ ఐదు కిలోమీటర్లకీ 77 వేల రూపాయలవుతుందనే అంచనా కనపడుతుంది మెట్టభూమి ఎకరాకు 150 రూపాయలనీ, మాగాణి ఎకరాకు వెయ్యిరూపాయలనీ, వొక్కొక కుటుంబానికి పునరావాస ఖర్చు వెయ్యి రూపాయలనీ వొక్కొక గుడిసె ఖర్చు 400 రూపాయలనీ; మొత్తం శ్రీహరికోట దీవిలోని 1608 కుటుంబాలను, 6 వేల చిల్లర మంది జనాభాను ఖాళీ చేయించేందుకు 20 లక్షలవుతుందని లెక్కవేసినట్టున్నారు.

అప్పుడే ఆ పల్లీయుల్లో కలకలం బయలుదేరినట్టున్నది. ఈ మొత్తం చాలా స్వల్పమనే అభిప్రాయం వారిలో ప్రబలినట్టున్నది. తమ లెక్కలప్రకారం 1 కోటి రూపాయలైనా అవుతుందని వాదిస్తున్నారు. ఎట్లనో రాజీగాచేర్చి కలెక్టరు

— కొరవ 6 వ పేజీలో



